సామాన్యుడి గొంతుగా.. సామాజిక సమర వేదికగా..

# మన చౌరాస్తా

*The Complete News way*

మన చౌరాస్తా
Telugu News
Channel

సంపుటి : 02 | సంచిక : 12 | ఎడిటర్ : ఉప్పలంచి నరేందర్ | మంగళవారం | 15.04.2025





## అంబేద్కర్ ఆశయాలు

# కొనసాగిద్దాం

- జనగామ కలెక్టర్ రిజ్వాన్ బాషా
- ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు
- పాల్గొన్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, ప్రముఖులు

2లో



General News



# అంబేద్కర్ ఆశయాలు కొనసాగిద్దాం

- జనగామ కలెక్టర్ రిజ్వాన్ బాషా
- ఘనంగా అంబేద్కర్ జయంతి
- పాల్గొన్న ఎమ్మెల్యే పల్లా, ప్రముఖులు



**జనగామ, మన చౌరాస్తా :** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అడుగు జాడలలో నడుస్తూ ఆ మహనీయుని ఆశయాలను కొనసాగించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ కోరారు. సోమవారం బస్టాండ్ సెంటర్ వద్ద సోమవారం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని జిల్లా షెడ్యూల్ కులముల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఈ సదర్భంగా జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, డీసీపీ రాజమహేంద్ర నాయక్, ఏసీపీ నితిన్ చేతన్, ఆర్డీఓ గోపిరామ్ ఆ మహనీయుని విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

అనంతరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు సమర్పించి నివాళులర్పించారు. సభను జ్యోతిప్రజ్వలన గావించి ప్రారంభించారు. వేడుకల సందర్భంగా కేక్ కట్ చేసి పండుగ వాతావరణం కల్పించారు. డాక్టర్ లక్ష్మీ నారాయణ ఆధ్వర్యంలో అసాధారణ ప్రతిభా శాలి అంబేద్కర్ పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఉత్సవ కమిటీ అధ్యక్షుడు పార్నంది వెంకటస్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో కలెక్టర్ ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ.. భారత రాజ్యాంగ నిర్మాత, షెడ్యూల్ కులముల మార్గదర్శకులు అంబేద్కర్ ఆలోచనలు, ఆశయాలు స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ప్రపంచంలో చిన్న చిన్న దేశాలు సాధించని స్వేచ్ఛ భారతదేశం సాధించిందంటే అది డాక్టర్ అంబేద్కర్ కృషి అన్నారు. అన్నిదేశాల నుంచి స్వీకరించిన అంశాలతో రాజ్యాంగం రూపొందించడం జరిగిందని, మేధావుల ఆలోచనల వలననే మనం ఈ రోజు ప్రజాస్వామ్యంతో స్వేచ్ఛ, స్వతంత్ర్యాన్ని అనుభవిస్తూ ఆనందంగా జీవిస్తున్నామన్నారు. ఉన్నత భావాలతో రచించిన రచనలు ప్రతి ఒక్కరినీ ఆకట్టుకొని, జీవితాలను ప్రభావితం చేశాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిరుపేద ప్రజలు కడుపు నిండా భోజనం చేయాలని ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన సన్న రకం బియ్యం పంపిణీ కార్యక్రమంలో తాను స్వయంగా పాల్గొని లబ్ధిదారుల ఇంటికి వెళ్లి భోజనం చేయడం జరిగిందని, వారి కుమారుడు ఉన్నత విద్య అభ్యసించడం అంబేద్కర్ రచించిన రచనలే కారణమన్నారు.

రాజీవ్ యువ వికాస పథకం ప్రవేశపెట్టి నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలని, ఆర్థికాభివృద్ధికి బాటలు వేయాలని అర్హులైన వారి నుంచి దరఖాస్తులు కోరుతున్నామని, అత్యధికంగా రుణాలు పొంది జీవనోపాధికి మార్గం సుగమం చేసుకోవాలని అంది వచ్చిన ఈ సదవకాశాల ను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా బలోపేతం కావాలన్నారు.

జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ రాజ్యాంగం స్వేచ్ఛను, సమానత్వాన్ని ప్రసాదించిందని, సమాజంలో ప్రజలందరూ ఆనందంగా జీవించేందుకు రాజ్యాంగం దోహదపడిందన్నారు. పేదలకు అండగా ఉంటానని, అంబేద్కర్ ఆలోచనలు, ఆశయ సాధనకు కట్టుబడి ఉంటానని, ఐక్యతతో మనమందరం ముందడుగు వేయాలన్నారు. విద్యనే అభివృద్ధికి పునాది అని ప్రతి ఒక్కరూ గ్రహించాలన్నారు. ఏ అవకాశాలు లేని రోజుల్లోనే అంబేద్కర్ ఎన్నో అవాంతరాలు అధిగమించి ఉన్నత విద్య అభ్యసించారంటే ప్రతి ఒక్కరూ ఆలోచించాలని, వారు అందించిన అవకాశాలను వినియోగించుకొని ఉన్నత విద్యావంతులుగా ఎదగాలన్నదే తన కోరిక అన్నారు. అనంతరం సహపంక్తి భోజన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా షెడ్యూల్ కులముల అభివృద్ధి అధికారి డాక్టర్ విక్రమ్ కుమార్, ఎస్సి కార్పొరేషన్ ఈడీ మాధవి లత, ఉత్సవ కమిటీ ఉపాధ్యక్షుడు కందుకూరి ప్రభాకర్, దూసరి ధనలక్ష్మి, బానోతు ధర్మ భిక్షం, ప్రధాన కార్యదర్శి కన్నారపు శివ శంకర్, బొట్ల శేఖర్, గద్దల కిషోర్, గద్ద సాయికుమార్, ఉత్సవ కార్యదర్శి గజ్వేల్లి ప్రతాప్, పాల మాకుల జితేందర్, పత్రి నరసయ్య, వాంకుడోత్ అనిత, బక్క శ్రీను, కోశాధికారి సుద్దాల కుమార్ స్వామి, సహాయ కోశాధికారి, బత్తిని యాదయ్య, సమన్వయ కమిటీ సభ్యులు డాక్టరు పి.సుగుణాకర్ రాజు, డాక్టర్ సిహెచ్ రాజమౌళి, పసుల ఎటేల్, డాక్టర్ కృష్ణ, డాక్టర్ లింగ మూర్తి, డాక్టర్ లక్ష్మీనారాయణ నాయక్, డాక్టర్ వంశీ, డాక్టర్ బాలాజీ, డాక్టర్ కరుణాకర్ రాజు, నీర్మల రాములు, గిరిమల్లె రాజు, బోట్ల నర్సింగరావు, డాక్టర్ ప్రీతి దయాల్, గద్దల నరసింగరావు , గదపాక రామ్ చందర్, మల్లిగారి రాజు, మల్లిగారి మధు, నక్క సురేష్, జోగు ప్రకాష్, రాగల్ల ఉపేందర్, పైసా రాజశేఖర్, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు గిరిమల్ల రాజు, ఉపాధ్యక్షుడు బొట్ల రమేష్, బొల్లపల్లి శ్రీనివాస్, ఇండియన్ కరెన్సీ పై అంబేద్కర్ ఫోటో సాధన సమితి జనగామ జిల్లా అధ్యక్షుడు పులి శేఖర్, ప్రతినిధులు, నాయకులు, పోలీస్ అధికారులు, టీఎస్ఎస్ కళాకారులు, తదితరులు పాల్గొన్నారు.





## నష్టపోయిన రైతులను ఆదుకుంటాం..

### డీఏవో రామారావు నాయక్

**జనగామ, మన చౌరాస్తా :** జిల్లాలో అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకుంటామని జిల్లా వ్యవసాయ, ఉద్యాన వన శాఖ అధికారులు రామారావు నాయక్, శ్రీధర్ తెలిపారు. సోమవారం కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదేశాల మేరకు జిల్లాలోని చిల్పూర్, పాలకుర్తి, దేవరుప్పుల, కొడకండ్ల, లింగాల ఘన్పూర్, తరిగొప్పుల, జనగామ మండలాల్లో అకాల వర్షానికి, వడగండ్ల వానకు నష్టపోయిన మామిడి తోటలు, వరి పంటలను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా జనగామ మండలంలోని పెంబర్తి, సిద్దంకి గ్రామాల్లో, లింగాల ఘనపురం మండలంలోని కళ్లెం గ్రామంలో పంట నష్టపోయిన రైతులతో సమావేశమై పంట నష్ట వివరాలను జిల్లా కలెక్టర్ ద్వారా ప్రభుత్వానికి నివేదిస్తామని తెలియజేశారు. చిల్పూర్ మండలంలో వరి పంట 1010 ఎకరాల్లో, దేవరుప్పుల మండలంలో వరి పంట 88 ఎకరాల్లో, మామిడి తోట 4 ఎకరాలతో కలిపి మొత్తం 92 ఎకరాల్లో, జనగామ మండలంలో వరి పంట 2291 ఎకరాల్లో, మామిడి తోట 367 ఎకరాలతో కలిపి మొత్తం 2658 ఎకరాల్లో, కొడకండ్ల మండలంలో వరి పంట 74 ఎకరాల్లో, లింగాల ఘనపురం మండలంలో వరి పంట 240 ఎకరాల్లో, మామిడి తోట 125 ఎకరాల్లో, పాలకుర్తి మండలంలో వరి పంట 280 ఎకరాల్లో, తరిగొప్పుల మండలంలో వరి పంట 60 ఎకరాలతో కలిపి వరి పంట 4043 ఎకరాల్లో, అలాగే మామిడి తోటలు 496 ఎకరాల్లో మొత్తం 4539 ఎకరాల్లో పంట నష్టం వాటిల్లినట్లుగా ప్రాథమిక నివేదికను ప్రభుత్వానికి సమర్పించినట్లు తెలిపారు. అదే విధంగా రైతుల వారీగా పూర్తి సమగ్ర నివేదికను తయారు చేసి సమర్పించాల్సిందిగా వ్యవసాయ విస్తరణ అధికారులను ఆదేశించారు. పర్యవేక్షణలో ఏడీఏ వసంత, ఏఓ వెంకటేశ్వర్లు, వ్యవసాయ విస్తరణ అధికారి ప్రత్యూష తదితరులు పాల్గొన్నారు.



## చలో వరంగల్ పోస్టర్ ఆవిష్కరణ

**జనగామ, మన చౌరాస్తా :** జనగామ పట్టణం 21వ వార్డులో బీఆర్ఎస్ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ మామిడాల రాజు ఆధ్వర్యంలో చలో వరంగల్ బీఆర్ఎస్ రజతోత్సవ పోస్టర్‌ను సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 27న జరిగే సభకు కార్యకర్తులు పెద్ద సంఖ్యలతో తరలి వచ్చి విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు మంగ రామకృష్ణ, చిర్ర బీరయ్య, చిన్నం రాజు, మోటే కేశవులు, బాలమైన రమేష్, బండ శ్రీశైలం, పర్ష సాయిమల్లయ్య, వాసం యాకూబ్, దాసరి రమేష్, బాల్దె వెంకటేష్ పాల్గొన్నారు.




# అందరి వాడు అంబేద్కర్

**జనగామ టౌన్, మన చౌరాస్తా :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందరి వాడని పలువురు వక్తలు అన్నారు. సోమవారం అంబేద్కర్ జయంతి సందర్భంగా జనగామ పట్టణలోని సీపీఎం కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. సీపీఎం జనగామ పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్, జిల్లా కమిటీ సభ్యుడు బూడిద గోపి, పట్టణ కమిటీ సభ్యులు బాల్నే వెంకట మల్లయ్య ఆధ్వర్యంల జరిగిన ఈ కార్యక్రమంలో ప్రపంచ గర్వించదగ్గ విజ్ఞాని, మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. కార్యక్రమంలో పట్టణ కమిటీ సభ్యులు కళ్యాణం లింగం, బూడిది ప్రశాంత్, పాము శ్రీకాంత్, బండ సౌందర్య, కార్యదర్శులు భూనాద్రి వెంకటేష్, గంగరబోయిన మల్లేష్‌రాజ్, కొండ వరలక్ష్మి, సిద్ధిరాల ఉపేందర్, మాదాసి సుధాకర్, మతం సాయి ప్రసాద్, కోయల్ కార్ సాయి ప్రకాష్, గట్టయ్య నాగరాజు, గుంటుపల్లి సబిత తదితరులు పాల్గొన్నారు.



## అంబేద్కర్ ఆశయ సాధనకు ఉద్యమించాలి

**చేర్యాల, మన చౌరాస్తా :** అంబేద్కర్ ఆశయ సాధన కోసం దళిత, బహుజనులందరూ ఏకమై పోరాడాలని మానవత్వాన్ని మరిచి మతోన్మాదాన్ని ప్రేరేపించే వారిని రూపుమాపడమే అంబేద్కర్ కు నిజమైన నివాళి అని సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు కొంగరి వెంకట మావో పిలుపునిచ్చారు. సోమవారం డాక్టర్ అంబేద్కర్ జన్మదినం సందర్భంగా చేర్యాల మండలం ముస్త్యాల గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కొంగరి వెంకట మావో మాట్లాడుతూ అంబేద్కర్ రాసిన రాజ్యాంగ ఫలాలను ఎస్సీ, ఎస్టీ దళిత బహుజనులకు దక్కకుండా అగ్ర వర్ణాలు కుట్రలు చేస్తున్నాయని ఆరోపించారు. అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ ఉద్యమించాలన్నారు. కార్యక్రమంల సీపీఎం మండల కమిటీ సభ్యులు రేపాక కుమార్, గ్రామ శాఖ కార్యదర్శి ఎండి ఎజాస్, యాడారం బ్రహ్మయ్య, కర్ణ కంటి నాగరాజు పాల్గొన్నారు.




## జై బాపు.. జై భీమ్.. జై సంవిధాన్ ర్యాలీ

**లింగాలఘణపురం, మన చౌరాస్తా :** మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొల్లూరి నర్సింహులు (శివకుమార్), మాజీ జడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు కిసరా దిలీప్ రెడ్డి, ప్రోగ్రాం మండల కోఆర్డినేటర్ జనగామ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బోనాసి క్రాంతి ఆధ్వర్యంలో మండల కేంద్రంలో జాతీయ జెండా, రాజ్యాంగం, బాపు, అంబేద్కర్ చిత్ర పటాలు, కరపత్రాలతో పెద్ద ఎత్తున భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ అనంతరం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, జనగామ వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ కొల్లూరి నర్సింహులు (శివకుమార్) జై బాపు.. జై భీమ్.. జై సంవిధాన్ ప్రతిజ్ఞ అందరితో చేయించి ఈ కార్యక్రమానికి సంబందించిన సందేశాన్ని తెలిపారు. అనంతరం అంబేద్కర్ జయంతి సందర్భంగా మండల కేంద్రంలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు, సమన్వయ కమిటీ సభ్యులు, పీఏసీఎస్‌చైర్మన్లు, దేవస్థాన కమిటీ చైర్మన్, పీఏసీఎస్, ఏఎంసీ డైరెక్టర్లు, రైతులు, గ్రామ శాఖ అధ్యక్షులు, మాజీ ప్రజా ప్రతినిధులు, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## పాలకుర్తి క్యాంపు ఆఫీస్‌లో..

పాలకుర్తి : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని ఊరువాడ సోమవారం నిర్వహించారు. పాలకుర్తి మండల కేంద్రంలో క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. సేవలను కొనియాడారు. పాలకుర్తి చౌరస్తాలో ఎమ్మార్పీఎస్ నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి సేవలను కొనియాడారు. విష్ణుపురం లో ప్రముఖ సామాజికవేత్త వీరన్న నూతన విగ్రహాన్ని ఆవిష్కరించారు. భాజపా, భాజపా ఆధ్వర్యంలో అంబేద్కర్ మండల అధ్యక్షులు రవికుమార్, నవీన్ చిత్రపటానికి నాయకులు పూలమాలసి నివాళులర్పించారు. బమ్మెర, గూడూరు, చెన్నూరు లోని అంబేద్కర్ జయంతి కార్యక్రమాలు నిర్వహించారు.





## చేర్యాల కాంగ్రెస్ ఆధ్వర్యంలో..

**చేర్యాల, మన చౌరాస్తా :** డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా ఈ రోజు చేర్యాల పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో పట్టణాధ్యక్షులు దాసరి శ్రీకాంత్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చేర్యాల ఏఎంసీ వైస్ చైర్మెన్ కామిడి జీవన్ రెడ్డి సీనియర్ నాయకులు ఆడెపు చంద్రయ్య మాజీ జడ్పీటీసీ దాసరి కళావతి,మంచాల చిరంజీవులు, మాజీ కౌన్సిలర్లు ఆడెపు నరేందర్ గుడ్ల సంజీవులు పచ్చిమడ్ల సతీష్, అంబాల నాగేశ్వర్ గౌడ్ మామిడాల నాగరాజు కర్క సంతోష్ రెడ్డి,వెలుగుల దుర్గయ్య పచ్చిమడ్ల వెంకటయ్య కాటం శ్రీనివాస్ నీలం సన్నీ చింతల మల్లేశం,అంబాల రాములు గౌడ్,పిల్లి విజయ్ వంగపల్లి శ్రీనివాస్, మల్లిగారి నర్సింలు,ఎర్రమైసగల్ల గణేష్, గద్దల మహేందర్,బుట్టి బిక్షపతి, ఎండీ మతీన్,బోదాసు నాగేంద్రబాబు,దూడం వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.



## జనగామలోని 13వ వార్డులో...

**జనగామ టౌన్, మన చౌరాస్తా :** భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ధర్మకంచ 13 వార్డులని అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ లో కాంగ్రెస్ పార్టీ వార్డు అధ్యక్షుడు మిద్దెపాక స్టాలిన్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి, అంబేద్కర్ వాదులతో కలిసి కేక్ కక్ చశారు. ఈ కార్యక్రమనికి అంబేద్కర్ సంఘం రాష్ట్ర నాయకులు నిర్మల రాములు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బొట్ల నర్సింగరావు, మున్సిపల్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు మల్లిగారి మధు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ గాదేపాక రాంచందర్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఉడుగుల కిష్టయ్య, మంతపురి ప్రకాష్, గాదెపాక ప్రసాద్ పాల్గొని అంబేద్కర్ దేశానికి చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో వంగపల్లి శ్యామ్, తిప్పారపు అనిల్, గొర్రె ఉమేష్, నాగిళ్ళ శ్రీనివాస్, కందుల రవి, తోట జాన్, చింతల సాయి, దుస్సా నరేష్, కోడిశాల అశోక్, గంగారపు కిషన్, ఎర్ర పరమేష్, తోకల హరీష్, గొంగర్ల సాయి చరణ్, గంగారపు సాయి, జాలిగం శివ, పల్లె శ్రీనాథ్, పులి శ్రావణ్, బొంకురి రాకేష్, నాగిళ్ళ రాజు, తిప్పారపు రామచందర్, ఉప్పలయ్య, భిక్షపతి, మేకల స్వామి, ఎదునూరి యాదగిరి, సిద్ధులు, నాగిళ్ళ నర్సింహులు పాల్గొన్నారు.

General News



# కొనసాగుతున్న కాంగ్రెస్ పాదయాత్ర

**బచ్చనపేట, మన చౌరస్తా :** జాతీయ కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జై బాపు.. జై భీమ్.. జై సంవిదాన్ కార్యక్రమం జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ బచ్చన్నపేట మండల అధ్యక్షుడు నూకల బాల్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం మండలంలోని పడమటి కేశ్వాపూర్ గ్రామంలో కొనసాగింది. కార్యక్రమానికిముఖ్య అతిథిలుగా విచ్చేసిన చేర్యాల మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ నల్లనాగుల శ్వేత వెంకన్న, కోఆర్డినేటర్‌గా విచ్చేసిన ఆగం రెడ్డితో కలిసి సీనియర్ నాయకులు జంగిటి విద్యానాథ్ మాట్లాడుతూ సాక్షాత్తు పార్లమెంటు సాక్షిగా కేంద్ర మంత్రి అమిత్ షా రాజ్యాంగంపై చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నామన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రాజ్యాంగాన్ని, అదేవిధంగా రచించిన అంబేద్కర్‌ను విమర్శిస్తే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పక్షాన పెద్ద ఎత్తున ఉద్యమిస్తామన్నారు. బిజెపి నాయకులు అనుభవిస్తున్న పదవులు రాజ్యాంగం, అంబేద్కర్ పెట్టిన భిక్ష అన్నారు. కార్యక్రమంలో చల్ల సంతోష్ రెడ్డి, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పిన్నింటి కావ్య శ్రీ బాపు రెడ్డి, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాకేష్ కృష్ణన్, మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అలువాల ఎల్లయ్య, మాజీ సర్పంచ్ గిద్దెల రమేష్, ఎద్దు హరీష్, మాజీ ఎంపీపీ ఆరుగొండ పరుశురాములు, గ్రామశాఖ ప్రధాన కార్యదర్శి నరసింహ యాదవ్, సిద్దులగుట్ట చైర్మన్ మల్లారెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాసాపేట రవీందర్ రెడ్డి, మండల సీనియర్ నాయకులు నల్లగోనీ బాలకిషన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# 'రాజ్యాంగాన్ని మార్చేందుకు బీజేపీ కుట్ర చేస్తోంది'

**జనగామ టౌన్, మన చౌరాస్తా :** దేశంలో అన్ని వర్గాల ప్రజలకు సమాన హక్కులు ఉండాలని, అన్ని తరగతుల వారికి రాజకీయ, ఆర్థిక, సామాజిక రంగాలలో అభివృద్ధి చెందాలని వెనుకబడిన వర్గాలను ముందుకు తీసుకుపోవడానికి రిజర్వేషన్ వ్యవస్థను తీసుకొచ్చిన గొప్ప మహానుభావుడు అంబేద్కర్ అన్నారు. సోమవారం సిఐటియు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కార్యాలయంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బూడిద ప్రశాంత్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో విజేందర్ మాట్లాడుతూ ప్రపంచ మేధావులలో ఒకడిగా ఉండి విజ్ఞానాన్ని పంచిపెట్టిన గొప్ప విజ్ఞాన వేత్త అంబేద్కర్ అని కొనియాడారు. కుల వివక్ష, అంటరానితనం, సామాజిక న్యాయం వంటి రుగ్మతులపై పోరాటం చేసిన గొప్ప పోరాట యోధుడన్నారు. దేశంలో మూడోసారి అధికారంలోకొచ్చిన బిజెపి ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని రద్దుచేసి దాని స్థానంలో మనుధర్మ శాస్త్రాన్ని తీసుకు రావాలని విశ్వ ప్రయత్నాలు చేస్తుందన్నారు. మనువాద ఆధిపత్య శక్తులు అంబేద్కర్ జాతి నాయకుడిగానే ప్రచారం చేస్తున్నాయని, అంబేద్కర్ జాతీయస్థాయి నాయకులుగా ఎదిగి అనేక కీర్తి ప్రతిష్ట పొందిన మహానేత అంబేద్కర్ అన్నారు. మే 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో అన్ని వర్గాల ప్రజలు భాగస్వాములై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సీఐటీయూ టౌన్ కమిటీ సభ్యులు ఉపేందర్, మల్లేష్ రాజ్, చీర శ్రీను ధారవత్ మహేందర్, బునాద్రి వెంకటేష్, సుధాకర్, రాములు పాల్గొన్నారు.






# ప్రతి గ్రామంలో శోభాయాత్రను నిర్వహించాలి

**జనగామ, మన చౌరాస్తా :** జిల్లా కేంద్రంలో నిర్వహించిన హనుమాన్ శోభాయాత్రను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యదర్శి డాక్టర్ మోహనకృష్ణ భార్గవ ధన్యవాదాలు తెలిపారు. సోమవారం ఉదయం శ్రీరాంనగర్ కాలనీ శ్రీసీతారామ చంద్రస్వామి దేవస్థానంలో విశ్వహిందూ పరిషత్ నగర కార్యకర్తలతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కనీవినీ ఎరుగని రీతిలో వందాలాది హిందువులు కదలివచ్చి శోభాయాత్రను విజయవంతం చేసారని, నగర కూడల్లు అంతా కాషాయమయంగా మారాయని, జై శ్రీరామ్ జై హనుమాన్ అంటూ జయ నినాదాలతో మారుమ్రోగాయని అన్నారు. ఇదే విధమైన ఐఖ్యత, చైతన్యంతో మరెన్నో కార్యక్రమాలు చేపడుతూ హిందువుల శక్తిని, భక్తిని, యుక్తిని, చైతన్యాన్ని చాటిచెపుతూ జనగామ కేంద్రంలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పాలని పిలుపునిచ్చారు. ఇదే విధంగా యావత్ జిల్లాలోని ప్రతీ గ్రామంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేపట్టడానికి ప్రణాళికను రూపొందించినట్లు తెలిపారు. ప్రతీ గ్రామంలో హనుమాన్ శోభాయాత్రలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పాశం శ్రీశైలం, సహ కార్యదర్శి చిలువేరు హర్షవర్ధన్, ఉల్లెంగుల రాజు నగర ప్రముఖ్ అంబటి బాలరాజు, సభ్యులు కుందారపు బైరునాథ్, మాసరాజు, కుర్రెముల రాంప్రసాద్, ఉమాకర్ రెడ్డి, కందాడి యాదగిరి, తెల్కపల్లి సాయికుమార్, చంద్రగిరి దుర్గాప్రసాద్, అవదుర్తి శ్రీనివాస్, మహేందర్ పాల్గొన్నారు.



# 19న రన్ ఫర్ జీసస్

**నల్లగొండ, మన చౌరాస్తా :** ఏప్రిల్ మాసం 19న శనివారం ఉదయం 6 గంటలకు ఎన్జీ కాలేజీ గ్రౌండ్ నుంచి ప్రారంభం కానున్న రన్ ఫర్ జీసస్ కార్యక్రమానికి సంబంధించి పోస్టర్‌ను మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, మాజీ జడ్పిటిసి వంగూరు లక్ష్మయ్య ఆవిష్కరించారు. కౌన్సిలర్లు, నల్లగొండ జిల్లా క్రిస్టియన్ మైనారిటీ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు దాసరి ప్రీతి ప్రశాంత్ కుమార్, పట్టణ కాంగ్రెస్ నాయకురాలు పద్మా నరసింహ ఆవిష్కరణల పాల్గొన్నారు. కార్యక్రమంలో యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు పాస్టర్ కత్తి డేవిడ్ రాజు , చీఫ్ అడ్వైజర్ దాసరి ప్రీతి ప్రశాంత్ కుమార్, ట్రెజరర్ పాస్టర్ రవికుమార్, ఉపాధ్యక్షులు పాస్టర్ పుల్ల రాజ్ కుమార్ , పాస్టర్ తిమోతి, పాస్టర్ గిడియన్, పాస్టర్ యేసయ్య, పాస్టర్ పేర్ల సాంసంగ్, పాస్టర్ ఐజక్, పాస్టర్ ప్రభాకర్ పాల్గొన్నారు.



# బీసీల కోసం 'మన ఆలోచన'

**జనగామ, మన చౌరాస్తా :** బీసీల అభ్యున్నతి కోసమే మన ఆలోచన సాధన సమితి పని చేస్తుందని బీసీ కుల సంఘాల జనగామ జిల్లా సమన్వయ కర్త కన్న పరశురాములు అన్నారు. బీసీల కోసం ఈ నెల 15న ఎగ్జిబిషన్ గ్రౌండ్ హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మన ఆలోచన సాధన సమితి ఆవిర్భావ సభకు సంబంధించిన పోస్టర్, కరపత్రాన్ని సోమవారం జనగామ జిల్లా కేంద్రంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పరశురాములు మాట్లాడుతూ బీసీల సామాజిక, ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక హక్కుల సాధన కోసం ఉద్యమిస్తున్న కటకం నర్సింగరావు నేతృత్వంలో ప్రారంభిస్తున్న "మన ఆలోచన సాధన సమితి" ని బీసీలు అందరూ స్వాగతించి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ బీసీ కుల సంఘాల యువ నాయకులు మామిండ్ల ఆంజనేయులు, సిద్ధం శివకుమార్, పిట్టల సురేష్ ముదిరాజ్, గునిగంటి రామకృష్ణ, గుజ్జుల కుమారస్వామి కాగితాల అజయ్ సాగర్, నోముల శ్రావణ్, నవీన్ కుమార్, ఈశ్వర్ సాయి తదితరులు పాల్గొన్నారు.

# పేదింటిలో సన్న బియ్యం భోజనం

**బచ్చన్నపేట, మన చౌరాస్తా :** నిరుపేద కుటుంబంలో పుట్టి కడుపునిండా తినలేని మాకు సన్న బియ్యంతో మంచి ఆహారాన్ని అందించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కృతజ్ఞతలు అని బచ్చన్నపేట మండలంలోని పడమటి కేశవాపూర్ గ్రామానికి చెందిన భార్య భర్తలు ఆరిఫా, ఖాసీం అన్నారు . సోమవారం తన ఇంటికి వచ్చిన కాంగ్రెస్ నాయకులకు సన్న బియ్యంతో అన్నం పెట్టడం మా కుటుంబానికి ఎంతో సంతోషమని వారు అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన సన్న బియ్యంతో కడుపునిండా అన్నం పెట్టిన భార్యాభర్తలను కాంగ్రెస్ నాయకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ శ్వేతా వెంకన్న, మండల ఇన్చార్జ్ పూర్మ ఆగం రెడ్డి, మహిళ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిన్నింటి కావ్యశ్రీ బాపిరెడ్డి, జంగిటి విద్యా నాథ్, ఆరగొండ పరుశురాములు, గిద్దల రమేష్, చల్లా సంతోష్ రెడ్డి, నరసింహ యాదవ్, కాగిత గణేష్, మహిళా కాంగ్రెస్ సిద్దిపేట ప్రధాన కార్యదర్శి రాజేశ్వరి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాకేష్, మండల కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు ఎద్దు హరీష్, చేర్యాల టౌన్ కాంగ్రెస్ అధ్యక్షురాలు వంగా జయ, చేర్యాల వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ తడిక లింగం, బాల లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.